అధికార పార్టీ నాయకులు అండదండలతో అక్రమ మైనింగ్ తవ్వకాలు!

జనసేన, బీజెపి నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో అధికార పార్టీ (వైసీపీ) నాయకులు అండదండలతో అక్రమ మైనింగ్ తవ్వకాలు విచ్చల విడిగా జరుతున్నాయని జిల్లా జనసేన పార్టీ నాయకుడు,దళిత సత్తా రాష్ట్ర అధ్యక్షులు రేగిడి లక్ష్మణరావు, మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సరిది రామునాయుడు లు ఆరోపించారు. శనివారం ఇరువురు నేతలు వేరు వేరుగా విశాలాంధ్ర మాట్లాడుతూ అక్రమ మైనింగ్ తవ్వకాలు బుధరాయవలస, గర్భం, కొత్తకర్ర గ్రామాలు సరిహద్దుల్లో సంవత్సరాలు నుండి జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఈ అక్రమ మైనింగ్ తవ్వకాలు లో అధికార వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్య వాటాదారులని తీవ్రంగా ఆరోపించారు. అధికారపార్టీ నేతలుకు చేతులుకు బురద అంటకుండా, అనుచరులు తో తవ్వకాలు జరిపి లక్షలాది రూపాయిలు సంపాదిస్తున్నారని అన్నారు. అక్రమ మైనింగ్ తవ్వకాలు భాగోతం అధికారులుకు తెలిసినా చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుపుతున్న వ్యక్తులుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోని పక్షంలో జనసేన, బిజెపి పార్టీలు తరుపున నిరసన పోరాట కార్యక్రమాలు చేసేందుకు కార్యాచరణ రూపొందించటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ అక్రమ మైనింగ్ తవ్వకాలు లో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ముఖ్య వాటాదారులని తీవ్రంగా ఆరోపించారు. అధికారపార్టీ నేతలుకు చేతులుకు బురద అంటకుండా, అనుచరులతో తవ్వకాలు జరిపి లక్షలాది రూపాయిలు సంపాదిస్తున్నారని అన్నారు. అక్రమమైనింగ్ తవ్వకాలు భాగోతం అధికారులుకు తెలిసినా చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుపుతున్న వ్యక్తులుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోని పక్షంలో జనసేన, బిజెపి పార్టీలు తరుపున నిరసన పోరాట కార్యక్రమాలు చేసేందుకు కార్యాచరణ రూపొందించటం జరుగుతుందని హెచ్చరించారు.

ఉల్లంఘనలకు గురవుతోన్న రాజ్యాంగం : జనవిజ్ఞానవేదిక వ్యవస్థాపకులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : భారతదేశ ప్రజల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అంశాలు అడుగడుగునా ఉల్లంఘనలకు గురవుతున్నాయని, ప్రపంచంలో భారత రాజ్యాంగానికి ఎంతో గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ దేశ పాలకులు మాత్రం ఆ రాజ్యాంగ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు, సామాజిక విశ్లేషకులు, రచయిత డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం గురజాడ పాఠశాలలో రాజ్యాంగ హక్కులు-ఉల్లంఘనలు అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మంచి భావాలతో రచించినప్పటికీ భవిష్యత్తులో అవసరమనుకుంటే రాజ్యాంగంలోని అంశాలను సవరణలు చేసుకోవచ్చని అంబేద్కర్ ఆనాడే చెప్పారని, అయితే భారతదేశ పాలకులు మాత్రం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజల హక్కులను కాల రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులని రాజ్యాంగం చెబుతుంటే మన పాలకులు మాత్రం మేము పాలకులం ప్రజలు బానిసలు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని అంశాల పట్ల ప్రజలకు అవగాహన అవసరమని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక భారత్ రాజ్యాంగం అంటే ఏమిటి, రాజ్యాంగ పీఠిక అంటే ఏమిటి అన్న అంశాలపై తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు 3 వేల సదస్సులను నిర్వహించే విధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం.వి. ఆర్ కృష్ణాజి, గంధ్రేటి లక్ష్మణరావు, డాక్టర్ ఎం.వి.ఆర్ వెంకట్రావు, జిల్లా పూర్వ అధ్యక్షుడు అల్లూరి శివ వర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, షిణగం శివాజీ, పి. షణ్ముఖరావు, గురజాడ పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో వెంచర్ కాపిటల్ ఫండింగ్, ఏంజెల్ ఇన్వెస్ట్మెంట్ కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతంఇంజనీరింగ్ కళాశాలలో వెంచర్ కాపిటల్ ఫండింగ్ మరియు ఏంజెల్ ఇన్వెస్ట్మెంట్ మీద కార్యశాల నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రీన్జామ్స్ కో-ఫౌండర్ వరుణ్ జామి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్ కాపిటల్ ఫండింగ్ ఏంజెల్ ఇన్వెస్ట్మెంట్ యొక్క ఉద్దేశ్యము మరియు నూతన వ్యాపారస్తులు పొందే ప్రయోజనాలను తెలియజేశారు.సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు నూతన వ్యాపారాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ నూతన వ్యాపారాల వలన సమాజ అభివృద్ధికి దోహదం చేయవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాఘాధిపతి డాక్టర్ ఎస్. వరూధిని మరియు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గం తెర్లాం మండలం విజయరాంపురం సచివాలయ పరిధిలో గల అప్పలంపేట, కొల్లివలస గ్రామాల్లో 2వ రోజు శనివారం సాయంత్రం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు.ఆయన వెంట ఎంపీపీ,జడ్పీటీసీ, ఏఎంసీ చైర్మన్,సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు,వైసీపీ నాయకులు హాజరయ్యారు.

భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు

రైతు సంక్షేమమే ధ్యేయంగా వైయస్ జగన్ ప్రభుత్వం

సమీక్ష సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు

ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్రంలోని వైయస్ జగన్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ ప్రభుత్వ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని గాజులరేగ లో ఉన్న వ్యవసాయ పరిశోధనా స్థానంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయనగరం జిల్లా వ్యవసాయ అధికారి వీటి రామారావు, వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాఖాధిపతి డాక్టర్ ఎస్. అనూరాధ, కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ లు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ శాఖ డీడీలు , ఏడీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమిలోని పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంటలు వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవచ్చన్నారు. తద్వారా మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చని అభిప్రాయ పడ్డారు. దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగ్గటమే కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చని సూచించారు. పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలుగుతామని పేర్కొన్నారు.

ఎరువులు విత్తనాలు సిద్ధం

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన తరుణంలో.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్బికేల్లో.. రైతుల కోసం ఎరువులు, విత్తనాలు సిద్ధంగా ఉంచామని రాష్ట్ర ప్రభుత్వ వ్యవ సాయ

సలహా దారులు శ్రీ ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి తెలిపారు. చెరువులు, బోర్లు, నదుల కింద వరిసాగు చేసుకు నేందుకు రైతులు సంసిద్ధమవుతున్న నేపథ్యంలో నాణ్యమైన వరి వంగ డాలతో పాటు ఇతర పంటల విత్తనాలు కూడా కొరత లేకుండా ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అలాగే పురుగు మందులను కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని రైతులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన వ్యవసాయ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి , ప్రభుత్వంతో చర్చించి.. పురుగు మందులను కూడా సిద్ధం చేయిస్తామని వారికి హామీ ఇచ్చారు .

చిరుధాన్యాల విక్రయశాలను ప్రారంభించిన మంత్రులు

విశాలాంధ్ర-విజయనగరం: స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద, డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య ఏర్పాటు చేసిన చిరుధాన్యాల విక్రయశాలను, విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని శనివారం ప్రారంభించారు. ఈ స్టాల్ లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఈ స్టాలు పక్కనే ఏర్పాటు చేసిన గెట్‌టోస్ కేఫ్ ను కూడా మంత్రులు ప్రారంభించారు. కార్యక్రమంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డిఆర్ఓ ఎం గణపతి రావు, డిఆర్డిఎ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి, జడ్పీ సీఈవో కె.రాజ్ కుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

మరొక్కసారి జగనన్న ను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అప్పలనరసయ్య

విశాలాంధ్ర-దత్తిరాజేరు: రాష్ట్ర ప్రజల మేలుకోరే ముఖ్యమంత్రి జగనన్నను మరొక్క సారి ఆశీర్వదించండి అని పాచలవలస సచివాలయ పరిధిలో గల పి. లింగాలవలస గ్రామంలో శనివారం గడపగడపకు కార్యక్రమంలో ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలు చూడకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలును అందిస్తున్న ఏకైక ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల కు వివరించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాల నాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హమలీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

ఏఐటీయూసీ నియోజకవర్గ కన్వీనర్ పురం అప్పారావు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మెయిన్ రోడ్ నందు గల వాటర్ ట్యాంక్ వద్ద హమాలీలు తో ఏఐటీయూసీ నియోజకవర్గ కన్వీనర్ పురం అప్పారావు శనివారం సమావేశం అయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యవస్థ రాకముందు నుండి పరిసర ప్రాంతాల్లో నిత్యవసర వస్తువులు మరియు ఇనుము సిమెంట్ తదితర వస్తువులు ఎగుమతి దిగుమతి అనగా లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న హమాలీలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ వీరికి విశ్రాంతి కోసం కానీ భోజనాలు చేయడానికి కానీ ఒక ప్రదేశం అంటూ లేదు ఎండలోను వానలోను భోజనాలు చేయవలసి వస్తుందని కనుక వీరికి మండల కేంద్రంలో కనీసం మూడు సెంట్లు ప్రభుత్వం కేటాయించాలని ఇప్పటికే గజపతినగరం సచివాలయం రెండు పక్కన ఉన్న పంచాయతీలో సుమారు 30 సెంట్లు స్థలంలో త్వరలో నిర్మించబోవు షాపులైన ఒక షాపుని విశ్రాంతి కోసం కేటాయించాలని నేటి ప్రభుత్వం హమాలీలకు ఎటువంటి ఆర్థిక సహకారం చేయలేదని హమాలీలు పనుల్లో ఉండగా ఇటువంటి ప్రమాదాలు కలిగిన షాపు యజమానులు మాత్రమే ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు గతంలో దాసరి ఆది కళాసికి యాజమాన్యం ఎంతోకొంత ఇవ్వడంతో వారి కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాసులు పాల్గొన్నారు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: కులమతాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. సారిపల్లి సచి వాలయ పరిధి కుదిపి, నీలంరాజుపేట గ్రామాలలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీ కాలువులు, సీసీ రహదారులు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను గ్రామస్తులు కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రతికుటుంబానికి నాలుగేళ్లలో రూ.2 లక్షలకు తక్కువ లేకుండా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చామని చెప్పారు. వచ్చే ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నాయకులు నడిపేన ఆనంద్, రాయి విభీషణరావు తదితరులు పాల్గొన్నారు.

ముకుందపురంలో హౌసింగ్ డే

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని ముకుంద పురం గ్రామంలో శని వారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వ ర్యంలో గృహ నిర్మాణ శాఖ శనివారం హౌసింగ్ డే కార్య క్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని జగనన్న లేఅవుట్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంద ర్శించారు. ఇదివరకు లేఅవుట్లో స్థలాలను అప్పగించని లబ్ధిదారులకు వారి స్థలాలను వెంటనే అప్పగించాలని వీఆర్వో ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సాయి కూర్మానాద్ పట్నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడానికి జగనన్న కాలనీలో ఇళ్లను మంజూరు జరిగిందనిఅన్నారు.ఇప్పటికీ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిం చని లబ్ధిదారుల ఇళ్లపట్టాలను రద్దుచేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గంట అప్పల నాయుడు,ఎన్ఆర్ఈజీఎస్ జే.ఈదేముడు (దేవకుమార్), పంచాయతీ కార్యదర్శి,వీఆర్వో కామరాజు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవం మరియు ఇంద్రధనస్సు గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని ఎంపీడీవో ఆఫీసులో మండల కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం మరియు ఇంద్రధనస్సు పథకం గోడ పత్రికలను పూస పాటిరేగ మండలం ప్రత్యేక అధికారిని శాంతి కుమారి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండలంలో అనేక శాఖల నుండి అభివృద్ధి వివరాలు అడిగి తెలుసుకున్నారు మండలంలో విద్యార్థి దశలో ఉన్న బాల బాలికలు మొత్తంగా 2166 మంది ఇంతవరకు ట్రేస్ అవలేదని స్థానిక ఎంఈఓ తెలిపారు వారిని కనుగొనడానికి సాయి శక్తుల ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌తో పాటు మండలం ఎంపీడీవో ఈ రామారావు తాసిల్దార్ ఐ భాస్కరరావు డాక్టర్ రాజేష్ వర్మ ,భాగ్య రేఖ మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయండి : ఎంపీపీ

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా అథారిటీ వారు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం సరదాగా సందడిగా అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు(సతీష్) కోరారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ భవనంలో శని వారం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం పై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు,జడ్పిటిసి సభ్యులు శానాపతి అప్పలనాయుడు, హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామాలలో 17 సంవత్సరాలు వయస్సు పైబడిన క్రీడలపై ఆసక్తి కలిగిన యువతీ యువ కులకు, వ్యాయామ ఉపాధ్యాయులు మినహా ప్రభుత్వ ఉద్యోగులు ఆడుదాం ఆంధ్ర సరదాగా సందడిగా అనే కార్యక్రమంలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, కోకో, క్రికెట్, బ్యాట్మెంటన్, తదితర ఆటలు ఆడెందుకు వారి వివరాలను పంచాయతీ కార్యదర్శులవద్ద రిజిస్ట్రేషన్ చేసుకో వలసింది గా ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో బాల భాస్కరరావు, పి. ఆర్. జే.ఈ ఆలీ,ఇందిరా క్రాంతిపథం ఏపీఎం శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిడ్డిక మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన గిరిజన జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి జయన్న

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో నంద గ్రామం లో ఇటీవల జ్వరం కారణంగా మృతిచెందిన ఎర్ర సామంతవలస పదోతరగతి విద్యార్థి బిడ్డిక మహేంద్ర కుటుంబాన్ని గిరిజన జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి జయన్న, జెఏసి నాయకులు హిమరక ప్రసాద్, కూరంగి అజయ్ బాబు, సునీల్, జెఏసి కార్యవర్గ సభ్యురాలు రూప తదితరులు పరామర్శించారు. చేతికి అందివస్తాడనుకున్న కొడుకుపోయిన ఆ కుటుంబానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని, ఆ కుటుంబానికి ఉపాధి కల్పించ వలసినదిగా సోమవారం జెఏసి తరపున కలెక్టర్‌ని కలవనున్నట్లు తెలిపారు. తదుపరి వైఎస్ వలస ఎర్ర సామెతవలస ఆశ్రమ పాఠశాలకు వెళ్లి హెడ్‌మాస్టర్ని కలసి మహేంద్ర మరణంపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల లో వసతులు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.

ఇంద్రధనుస్సు , డీవార్మింగ్ కార్యక్రమాల పోస్టర్ల ఆవిష్కరణ



విశాలాంధ్ర-సీతానగరం: మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంను, డీ వార్మింగ్ కార్యక్రమాలను ప్రజా ప్రతినిదులు విజయవంతం చేయాలని సీతానగరం, పెదంకలం వైద్యులు శిరీష, రాధాకాంత్ లు తెలిపారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బలగ రవనమ్మ, జెడ్పీటీసీ బాబ్జిలతో పాటు మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచుల చేతుల మీదుగా ఆయా కార్యక్రమాలకు సంబందించి పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. మిషన్ ఇంద్ర ధనుష్ ద్వారా పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ళ పిల్లల వరకు షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు వేయాలని, ఎవైనా కారణాల వల్ల ఆసమయానికి పిల్లలకు టీకా వేయకపోతే వారిని గుర్తించి, వారికి ఈనెల 7నుండి 12 వరకు వేయడమే లక్ష్యమని వైద్యులు తెలిపారు. ఈనెల 10న డీ వార్మింగ్ డే కార్యక్రమం ద్వారా నులిపురుగులు నివారణకు మందులు వేయటం జరుగుతుందన్నారు. అందరు దీనిపై దృష్టిపెట్టి సహకారాన్ని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ మండల అధికారులు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు. అనంతరం రెండో పూట ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని ఉన్నత, ప్రాదమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని వైద్యులు శిరీష, రాధాకాంత్ లు నిర్వహించి డీ వార్మింగ్ కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. పిల్లలకు నులి పురుగులు మందులు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, ఎంఈ ఓ సూరిదేముడు, వెంకటరమణ, హెచ్ ఎం లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వై.ఎస్.ఆర్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం......



విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: వైఎస్ఆర్ లైఫ్ టైం అవార్డు-2023, వై.ఎస్.ఆర్ అచీవ్మెంట్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శని వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీసెస్, స్పోర్ట్స్ తదితర రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభా పాటవాలు చూపిన వ్యక్తులు దరఖాస్తు చేయుటకు అర్హులని వివరించారు. ఉత్తమ సేవలు అందిస్తున్నప్పటికీ ప్రజా జీవనంలో కనిపించక అజ్ఞాత వ్యక్తులుగా (అన్ సంగ్ హీరోస్) గ్రామాలు ఇతర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులు కూడా అర్హులని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంస్థలు, సొసైటీలు కూడా దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. వ్యక్తులు, సంస్థలు చేసిన పనిని ఒక పేజీలో క్లుప్తంగా తెలియజేస్తూ ఫోన్ నంబరు, ఇ మెయిల్ తో సహా తమ పూర్తి వివరాలను సమర్పించాలని ఆయన అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వ్యక్తులు, సంస్థలు తమ దరఖాస్తులను ఆగస్టు 20వ తేదీ లోగా సమర్పించాలని ఆయన కోరారు.

కలెక్టర్‌ను ప్రశంసించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో మొబైల్ టవర్ల ఏర్పాటులో కలెక్టర్ నిశాంత్ కుమార్ తీసుకున్న చొరవపట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి ప్రశంసించారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మాణం, రీ సర్వే, మొబైల్ టవర్ల ఏర్పాటు, ప్రాధాన్యతా పనులు, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. మొబైల్ టవర్ల ఏర్పాటులో చొరవ తీసుకుని స్థలాలను త్వరగా అప్పగించడం పట్ల ప్రధాన కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేసి ప్రశంసించారు. జగనన్న కాలనీలను జిల్లా కలెక్టర్లు సందర్శించి గృహాలు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఆగస్టు నెల చివరి వారంలో రాష్ట్రంలో 5 లక్షలగృహాలు ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నాభూమి - నాదేశం (మేరి మాటీ - మేరి దేశ్), నేలతల్లికి నమస్కారం - నాదేశం కార్యక్రమాన్ని ఈనెల 9న ప్రారంభించాలని ఆయన చెప్పారు. వసుధ వందన్ కార్యక్రమంను గ్రామ పంచాయితీలలో నిర్వహించి కనీసం 75 మొక్కలు నాటాలని ఆయన సూచించారు. పి.ఎం కిసాన్ - ఇ కెవైసి నమోదును ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వై.ఎస్.ఆర్ లైఫ్ టైం అవార్డు, వై.ఎస్.ఆర్ అచీవ్మెంట్ అవార్డు లకు ఈ నెల 20వ తేదీ లోగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను అక్టోబరు 2 నుండి నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా

కలెక్టర్ నిశాంత్ కుమార్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, గృహ నిర్మాణ సంస్థ ఇన్ ఛార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రమేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా గ్రామపంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సన్యాసినాయుడు, జిల్లా పశుసంవర్ధక అధికారి బి. శ్రీనివాసరావు అధికారులు, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 2 నుండి ఆడుదాం ఆంధ్ర

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అక్టోబరు 2న ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. ఫిట్ ఆంధ్రా ధ్యేయంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం స్థాయి నుండి మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామం, ప్రాంతంలో గల స్థానిక క్రీడలతో సహా మూడు కిలో మీటర్ల మారథాన్, యోగా, టెన్నికోయిట్ వంటి క్రీడలు ముఖ్యంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖోక్రీడలను పురుషులు, మహిళలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఆయా గ్రామాలకు చెందిన అభ్యర్థులు క్రీడలలో పాల్గొనవచ్చు అన్నారు. గుర్తింపు కార్డుగా ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు చూపించాలని ఆయన పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం 46 రోజుల పాటు కొన సాగుతుందని ఆయన చెప్పారు. క్రీడలలో పాల్గొనే అభ్యర్థులు ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, ఖో ఖో క్రీడలకు నియోజక వర్గ స్థాయిలో మొదటి బహుమతి రూ.35 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు., జిల్లా స్థాయిలో మొదటి బహుమతి రూ.60 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు., రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి రూ.5 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.3 లక్షలు, తృతీయ బహుమతి రూ.2 లక్షలు., బ్యాడ్మింటన్ కు నియోజక వర్గ స్థాయిలో మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు., జిల్లా స్థాయిలో మొదటి బహుమతి రూ.35 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు., రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి రూ.2 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.1 లక్ష, తృతీయ బహుమతి రూ.50 వేలుగా నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు. లోగో, మస్కట్ లను రూపొందించుటకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. వివిధ కమిటీలను నియమించాలని ఆయన సూచించారు. క్రీడా మైదానాలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. క్రీడాకారులకు బస ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతీ అంశం ప్రణాళి కాబద్ధంగా జరగా లని ఆయన స్పష్టం చేశారు. సచివాల యం స్థాయిలో సమా చారం అం దించి ప్రతి ఒక్కరూ అవ గాహన పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

అర్జున అవార్డు గ్రహీత శీరా జయరామ్ జిల్లా స్పోర్ట్స్ అంబాజిడర్‌గా ప్రభుత్వం నియమించిందని ఆయన చెప్పారు. సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.జగన్నాథరావు, డి.ఎస్.పి జి.మురళీధర్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. ప్రేమ్ కుమార్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వర రావు, పాలకొండ డి ఎల్ డిఓ గోపాల కృష్ణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. డి.నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

45 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్ట్



విశాలాంధ్ర-బెలగాం : 45 మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు అయిన సంఘటన పార్వతీపురం పట్టణంలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం విక్రాంపురం గ్రామానికి చెందిన వారణాసి చిరంజీవి పార్వతీపురం నుంచి 45 మద్యం సీసాలు అక్రమంగా విక్రాంపురం గ్రామానికి తీసుకొని వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నామనిస్ ఆయన వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బోగస్ కుల ధృవీకరణ పత్రాల విచారణ వేగవంతం : ఐటీడీఏ పీఓ



విశాలాంధ్ర-సీతంపేట: బోగస్ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు పొందిన వారిపై చేపడుతున్న విచారణను వేగవంతం చేస్తామని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శనివారం 4 కేసులకు సంబంధించి విచారణ నిర్వహించారు. ఈ సంధర్భంగా బోగస్ కుల ధృవీకరణ పత్రాలు పొందినట్టు అభియోగం ఎదుర్కొంటున్న వారితో మాట్లాడారు. వారి యొక్క విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువపత్రాలను పరిశీలించారు. సంబంధిత తహసిల్దార్‌తో మాట్లాడి ఇంకా పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, వీరఘట్టం తహసీల్దార్, డీడీ శ్రీనివాసరావు, సూపరిండెంట్ దేశ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురైన ఆశ్రమ విద్యార్థి

విశాలాంధ్ర-కురుపాం: గుమ్మలక్ష్మీపురం మండలం టిక్కాబాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఆరిక.సిద్దు(12) ఏడో తరగతి విద్యార్థి రాత్రి నిద్రపోతున్న సమయంలో పాముకాటు వేసింది. ఆలస్యంగా గుర్తించిన వార్డెన్, ఆశ్రమ పాఠశాల సిబ్బంది, ప్రాథమిక చికిత్స అనంతరం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి ఐసియు లో చికిత్స పొందుతున్న సిద్దు, మెరుగైన వైద్యం కోసం విశాఖ కే.జి.హెచ్ తరలించాలని సూచించిన వైద్యులు.

రీసర్వే పనులు పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బక్కుపేట, సుభద్ర సీతారాంపురం గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను తహశీల్దార్ ఎన్వీ రమణ శనివారం పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సరిహద్దులను గుర్తించి రాళ్లను పాతాలని రెవెన్యూ, సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రీ సర్వే ద్వారా భూ యజమానులకు శాశ్వత హక్కు రక్షణ కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం

చీఫ్ డైరెక్టర్ రేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే ద్వారా భూ యజమానులకు భూమి యొక్క శాశ్వత హక్కుతో పాటు, రక్షణ కూడా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని చీఫ్ డైరెక్టర్ రేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ మేరకు ప్రణాళిక అధికారులకు, సచివాలయ కార్యదర్శులకు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయన రీసర్వే యొక్క ప్రయోజనాలు, ఆవశ్యకత గూర్చి సోదాహరణగా వివరించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, అపోహలు వంటి విషయాలపై కార్యదర్శుల నుండి అడిగి తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను చూపారు. అనంతరం ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షణ ద్వారా భూ యజమానులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నదని అన్నారు. భవిష్యత్తు తరాలలో భూమి యొక్క తగాదాలు లేకుండా పూర్తి రక్షణ గా ఉంచడమే జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణ పథకం ఉద్దేశ్యమని అన్నారు. ఇప్పటివరకు 123 పురపాలక సంఘాలలో 96 పురపాలక సంఘాలలో డ్రోన్ సర్వే పూర్తయిందని అన్నారు. వీటిలో 56 పురపాలక సంఘాలలో అనుసంధానిత మ్యాపులు కూడా సిద్ధమైనట్లు చెప్పారు.త్వరలోనే శతశాతం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెను వెంటనే పరిష్కరించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు.భవన నిర్మాణ అనుమతులు కోరినప్పుడు గాని, ఇంటి కొళాయిలు అవసరమైనప్పుడు గాని ఆస్తి యొక్క వివరాలు పురపాలక సంఘానికి అవసరమవుతాయని, కానీ పూర్తిస్థాయిలో భూమి యొక్క రికార్డులు సంస్థలో ఉండవని, దీంతో రీ సర్వే పట్టడం ద్వారా పూర్తిస్థాయి వివరాలు అందుబాటులోకి వస్తాయని, పాలనాపరంగా కూడా సులభతరమైన రీతిలో ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామ కంఠం లో ఉన్న వివరాలను, మ్యాపింగ్ చేసిన వివరాలను, భూ యజమాని వద్ద గల వివరాలను సమగ్ర పరిశీలన జరిపిన అనంతరం హక్కు పత్రాలను అందివ్వడం జరుగుతుందన్నారు. రెవెన్యూ విభాగం వలే అర్బన్ ప్రాంతంలో కూడా హక్కు పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జరిగిన రీసర్వే పై అడ్మిన్ మరియు ప్రణాళికా కార్యదర్శులు, విఆర్వోల ద్వారా వివరాలను సేకరించి సమగ్ర అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సర్వే ప్రత్యేక అధికారి సుబ్బారావు, అడిషనల్ డిటిసిపి ప్రభాకర్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, సాలూరు, బొబ్బిలి, పార్వతిపురం, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్లు, అడ్మిన్ మరియు ప్రణాళిక కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బలగ రవనమ్మ అధ్యక్షతన శనివారం జరిగింది. పలుఅంశాలపై రామవరం, చెల్లంనాయుడువలస, కృష్ణ రాయపురం, పాపమ్మవలస, జోగమ్మ పేట, ఇప్పలవలస, తామరఖండి సర్పంచులు అధికారులను నిలదీశారు. సర్వసభ్య సమావేశంలో కీలకమైన ఎంపీటీసీలు మాత్రం మౌనంగానే ఉండిపోయారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ, ఏఓ అవినాష్, వైద్యులు శిరీష, రాధాకాంత్, పశు వైద్య అధికారి రామారావు, ఐసీడీఎస్ పిఓ సుగుణ, వెలుగు ఏపిఎం శ్రీరాములు, హౌసింగ్ ఏఈ జానకీరాం, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ పవణ్ కుమార్, పంచాయతీ రాజ్ జేఈ చంద్రమౌళి ,మండల విద్యాశాఖాధికారులు సూరి దేముడు, వెంకటరమణ, ఆర్ ఐ శ్రీనివాసరావు, ఉపాధిహామీపథకం ఏపిఓ భాను వివిద శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు సంప్రదించండి

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు సంప్రదించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి త్రినాధరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అడ్మిషన్లకు ఈనెల 17 గడువుతేదీ అని ఆయన చెప్పారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఈసి సాదారణ కోర్సులతోపాటు ఎంపిహెచ్ డబ్ల్యు (ఫీమేల్), సిఈటి, ఎంఅండ్ ఏఈటి, ఓఏఎస్ వొకేషనల్ కోర్సులలో సీట్లు ఉన్నందున అడ్మిషన్లకు సంప్రదించాలని కోరారు.కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు, లాబ్,పలితాలు, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని విద్యార్థులు జాయిన్ కావాలని కోరారు.

అధికారం ఎవరికి శాశ్వతం కాదు...!

నిరసన ర్యాలీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపక్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అధికారం ఎవరికి శాశ్వతం కాదనే విషయాన్ని వైసీపీ పెద్ద, చిన్న స్థాయి నాయకులు గుర్తుంచుకోండని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ అన్నారు. పుంగనూరులో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నాయకులపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వారి గూండాలు చేసిన రాళ్ల దాడిని నిరసిస్తూ ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దేవి జంక్షన్ వరకు గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ మీలాంటి సైకో ఆలోచనలతో టీడీపీ కూడా ఉండి ఉంటే 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టీడీపీ కూడా మీలాంటి దుశ్చర్యలు చేసుంటే అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి స్థాయిలో పాదయాత్ర చేయగలరా? చేయగలిగే వారా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి రాజ్యాంగ విలువలతో కూడుకున్నటువంటి పరిపాలన అందించాలి గాని దాడులు చేయడం, దారుణమైన వ్యక్తిగత విమర్శలు చేసి భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం పిరికిపందలు చేసే చర్యలుగా భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రజల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వ పరిపాలన మీద విశ్వాసం సన్నగిల్లడం వలన అది చూసి ఓర్వలేక ప్రజలు తమకు ఓటు వేయరనే అక్కసుతో ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేసి వారిని లేకుండా చేయాలని కుట్రపూర్వకంగా ప్రణాళిక రచిస్తున్నారని ఆరోపించారు. మీరు చేస్తున్న చర్యల వల్ల ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని, అందుకే మీరు రెచ్చగొట్టినటువంటి మీ కార్యకర్తలను ప్రజలు వెంబడించి తరిమికొట్టారని గుర్తు చేశారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా, ఒక జాతీయ పార్టీ అధ్యక్షులుగా ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుని కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను పంపించి రక్షణ కల్పిస్తూ ఉంటే మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడైన చంద్రబాబు నాయుడు రక్షణ కొరకై తగు జాగ్రత్తలు తీసుకోవాల్సింది పోయి వైఎస్సార్సీపీ పార్టీ వారు చేస్తున్నటువంటి దాడులను ప్రోత్సహించే విధంగా ఉంటున్నాయని విమర్శించారు. ఈ చర్యలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారనే భయంతోనే ఇటువంటి చేష్టలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై ఇటువంటి చర్యలు మానుకొని తమ పరిపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మంచి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లగుడు రవి కుమార్ (జామి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు), గొంప వెంకటరావు (వేపాడ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు), గొరపల్లి రాము (కొత్తవలస టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు), బండారు పెదబాబు (జామి మండలం మాజీ జడ్పీటీసీ), రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), రెడ్డి పైడి బాబు (జామి మాజీ మండల పార్టీ అధ్యక్షులు), గుమ్మడి భారతి (శృంగవరపుకోట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు), జుత్తాడ రామసత్యం (మండల పార్టీ కార్యదర్శి), శృంగవరపుకోట నియోజకవర్గం యువత, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 49, 50 డివిజన్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీర భద్రస్వామి పాల్గొన్న అనంతరం 41 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.200లకే కులాయి కనెక్షన్ల దరఖాస్తులను పలువురుకు అందజేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజాస్పందాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలువలు, రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జి కట్టుభుక్త తవిటి రాజు, స్థానిక కార్పొరేటర్ పట్టా ఆదిలక్ష్మి మాట్లాడుతూ శంకుస్థాపన మాసమహోత్సవాలలో భాగంగా 41 లక్ష రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. గతంతో పోల్చి చూసుకుంటే నగరంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని గత ప్రభుత్వం తీరువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వాటన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నాలుగేళ్లలో గణనీయమైన వృద్ధిని సాధించడం జరిగిందన్నారు. నగర అందాలను మరింత పెంచడమే కాక ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కోలగట్ల పెద్దపీట వేసారని అన్నారు. బి టి ఆర్ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం సంతోషదాయకమన్నారు. అక్కడ ప్రజలు కూడా ఎంతో ఆనందంతో తమ హర్షాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు,నడిపిల్లి ఆదినారాయణ, కనుగుల రాజా, పిఎసిఎస్ అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిం చాలని టీడీపీ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు శనివారం స్థానిక విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య వసతులు, మరుగుదొడ్లు కొరత,నీటి వసతులు లేక బాలికలను చదువు మాన్పిస్తున్నారని. పాఠశాలలో విద్యార్థులకు చాలి చాలని పుస్తకాలతో పాటు, కొన్ని చోట్ల పాత పుస్తకాలుతోనే సరిపెట్టేస్తున్నారని కొంతమందికి ఇప్పటికీ కూడా పాఠ్యపుస్తకాలు అందలేదని అన్నారు. కొన్ని గ్రామాల్లో పాఠశాల యొక్క భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఆంగ్లం విధానములో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత కూడా ఎక్కువగా ఉందని. ఇది పిల్లల విద్యా ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ- విద్యార్థుల నిష్పత్తిని అనుసరించి ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.

డా వైయస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో మన్యం జిల్లా ప్రథమం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు

విశాలాంధ్ర-బెలగాం : డా. వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 1,11,439 మందికి నేత్ర పరీక్షలు చేసి పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిందని అలాగే జిల్లాలో 22,942 మందికి కళ్లజోళ్లు పంపిణీ, 7,719 మందికి అంతర కుసుమం శస్త్ర చికిత్సలు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు తెలిపారు. అవ్వ తాతలకు నేత్ర పరీక్షలు గతంలో నిర్వహించినపుడు నేత్ర పరీక్షలు చేయించుకొనని వారికి మాఫ్ అప్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ప్రజలకు నేత్ర పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అదికారి జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్వతీపురం మండలం అడ్డాపుశిల గ్రామంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలలో వున్న 60 నుండి ఆ పై బడి వయస్సున్న వారికి నేత్ర వైద్య సహాయకురాలు ఉమా మాహేశ్వరి నేత్ర పరీక్షలు జరిపినట్లు తెలిపారు. గతంలో నేత్ర పరీక్షలు జరిపి కళ్లజోళ్లు అవసరం అయిన వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగన్నాథరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో శస్త్ర చికిత్సలు మరియు కళ్ళజోళ్లు అవసరం అయినవారికి రిఫరల్ చేసినట్లు, నేత్ర పరీక్షలు చేసిన వారిలో ఆపరేషన్ అవసరం అని గుర్తించిన వారికి ఆగస్టు 16వ తేదీన పుష్పగిరి కంటిఆసుపత్రికి శస్త్ర చికిత్సలు కోసం తరలిస్తున్నట్లు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికి ఉచిత శస్త్ర చికిత్స, రవాణా, మందులు, భోజన వసతి, కళ్లజోళ్ళను ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి మా లాంటి పేదలకు గ్రామంలోనే కంటి పరీక్షలు నిర్వహించినందుకు రోగులు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దా జగన్నాథ రావు పరిశీలన చేసి 60 వయస్సు దాటిన వారందరూ నేత్ర పరీక్షలు చేయించుకోవాలని తద్వారా అంధత్వం రాకుండా కంటి చూపును కాపాడు కోవాలని, ప్రస్తుతం కండ్ల కలక వ్యాధి వ్యాప్తి చెందుతుందని అందరూ అప్రమత్తంగా వుండి చికిత్స పొందాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 11వ డివిజన్ బెస్తా కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ బుక్లెట్లను అంద జేశారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు. అదే ప్రాంతంలో పైప్ లైన్ ద్వారా వృధాగా పోతున్న నీటిని గమనించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. అనంతరం వైసిపి నాయకులు వెంపడాపు శ్రీనివాసరావు, నాయన మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తున్నారన్నారు. నవరత్నాల అమలలో భాగంగా దాదాపు అన్ని హామీలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నగరాభివృద్ధికి చేస్తున్న కృషి మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగౌరీ విద్యానికేతన్ హైస్కూల్ విజయపరంపర..



విశాలాంధ్ర-శృంగవరపుకోట: వెలువడిన ట్రిపుల్ ఐటి ఫలితాల్లో భవానీ నగర్ గ్రామంలోని శ్రీగౌరీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కి చెందిన మహమ్మద్ రోషిని ట్రిపుల్ ఐటీ సీట్ సాధించినట్లు ప్రధానోపా ధ్యాయులు కాండ్రేగుల వెంకటరాము వెల్లడించారు. ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థిని రోషినీని హెచ్.ఎం శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరసగా రెండవ సంవత్సరం కూడా ట్రిపుల్ ఐటీ సీటుని శ్రీగౌరీ విద్యానికేతన్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థిని రోషినీని అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించటంతో పాటు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సజ్జల రామక్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, వై.ఎస్.ఆర్.పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకీష్ణా రెడ్డిని మర్యాద పూర్వకంగా శనివారం రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్ కలిసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.పి.టిడ్కో ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రములో జరిపినటువంటి పర్యటనలు గురుంచి, ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ఏ.పి.టిడ్కో సంస్థ అభివృద్ధి కొరకు పేదలకు త్వరితగతిన ఇళ్ళు అందించేందుకు చేపట్టిన చర్యలు గురుంచి వివరిస్తూ నేటికీ రాష్ట్రములో సుమారుగా 72వేల గృహాలు లబ్ధిదారులకు అందించే తీరును మరియు రాబోయే అనతికాలంలో మరో 50వేల గృహాలు అందించేందుకు చేస్తున్న కార్యాచరణను గురుంచి తెలియ జేయడం జరిగిందన్నారు. అనంతరం సజ్జల రామక్రిష్ణా రెడ్డి ముఖ్యమంత్రి దివ్య ఆశీస్సులుతో చేపట్టిన పదవిని ప్రభుత్వానికి సంస్థకు మంచి పేరు వచ్చే విధముగా కష్టపడి పనిచేశారని కొనియాడారు.

120లీటర్ల నాటు సారాయి స్వాధీనం, వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం రూరల్ పోలీసులు శనివారం నిర్వహించిన దాడుల్లో 120 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ వై. సింహాచలం తెలిపారు. ఎస్ఐ సింహాచలం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మండలం అడ్డూరివలస గ్రామం వద్ద శనివారం ఉదయం నిర్వహించిన తనిఖీల్లో పార్వతీపురం మండలం గంగాపురం పంచాయతీ తొక్కుడువలస గ్రామానికి చెందిన కండ్రిక నరసయ్య మోటార్ సైకిల్ పై 120 లీటర్ల నాటు సారాయిని మోటార్ సైకిల్ పై రవాణా చేస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై. సింహచలం తెలిపారు.

బదిలీలు, పదోన్నతులు రీఅపోర్షన్ ద్వారా సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి : ఏపిటిఎఫ్

విశాలాంధ్ర-బెలగాం: బదిలీలు పదోన్నతులు రీఅపోర్షన్ ద్వారా సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం పార్వతీపురం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శికి వ్రాసుకున్న వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నెలలో సుమారు 55వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు జరిగాయని, వీరిలో అనేకమంది రీఅపోర్షన్ ద్వారా సర్దుబాటు చేయబడ్డారని, వందలాది పాఠశాలలలో హెడ్మాస్టర్ పోస్టు రద్దు చేయబడిందని, ఆ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నెలవారి జీతాలు కూడా ఇంకా చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎంఈఓ-2 పోస్టులు మంజూరు చేసి నియామకాలు జరిగాయని, వారికి కూడా జీతాలు చెల్లించడానికి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని సుమారు 2.నెలలు కావస్తున్నా ప్రభుత్వం పై సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయులతో నిరసన ప్రదర్శన జరిగిందని ఇకనైనా వెంటనే అన్ని సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయులకు, ఎంఈఓ-2లకు జీతాలు తక్షణం చెల్లించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఎన్. బాలకృష్ణ, ఉపాధ్యాయురాలు వి. ప్రమీల, మండల అధ్యక్షులు తిరుపతినాయుడు, రమేష్, వెంకటి నాయుడు, పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు నిర్వహిస్తాం

పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట: ఆదివాసీ సంస్కృతి, సాంప్ర దాయాలు ఉట్టిపడేలా ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9వ తేదీన నిర్వహిస్తామని ఐటిడిఎ పీవో కల్పన కుమారి అన్నారు. శనివారం గిరిజన సంఘ నాయకులు ఐటిడిఎ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా పీవో మాట్లాడుతూ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్ని రకాల గిరిజన జాతులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పూజా కార్యక్రమాల్లో గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఓ రోసి రెడ్డి గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం, డిడి శ్రీనివాసరావు గిరిజన సంఘ నాయకులు, ఎంపీపీ బి ఆదినారాయణ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఐటిడిఎ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులను పరామర్శించిన ఎమ్మెల్యే అలజంగి

విశాలాంధ్ర-పార్వతీపురం: మాజీ శాసనసభ్యులు, టీడీపి నియోజక వర్గ మాజీ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై అత్యవసరంగా విశాఖపట్నం ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుని తన స్వగ్రామానికి విచ్చేసిన సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శ చేశారు.ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండమని సూచించారు. ఈపరామర్శలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు వెంట పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతంపేట: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 800 మంది భక్తులు, గ్రామస్తులు పాల్గొని వెంకటేశ్వర స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గత నాలుగు శనివారాల నుండి అన్నదానం చేయుటకు దాతలు ముందుకు వచ్చి, గుడి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ వారి సహాయ సహకారాలను, సేవా రూపంలో చేస్తూ వెంకటేశ్వరుని ఆశీస్సులు పొందుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వదించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాతలు ఇంజరాపు ఉమామహేశ్వరరావు, నిమ్మక కాంతారావు, నారా సాంబయ్య దేవాలయం సిబ్బంది రెడ్డప్ప, దేవాలయం కమిటీ సభ్యుడు మజ్జి సత్యం రిటైర్డ్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు ఘటనకు టీడీపీ నాయకుల ఖండన

విశాలాంధ్ర-కురుపాం: తెలుగుదేశం పార్టి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటన లో పోలీసులకు తెలుగుదేశం పార్టి కేడర్ కు మధ్య జరిగిన వివాదం ను స్థానిక తెలుగు దేశం పార్టి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా మాజీ ఎఎంసి చైర్మన్ దొంకాడ రామకృష్ణ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుయాయులు ఈ ఘటనలో కీలకమైన నిందితులనీ వారికి ఎస్పీ వత్తాసు పలుకుతూ తెలుగు దేశం పార్టి వారిదే తప్పు గా చూపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి ,చిత్తూరు ఎస్పీ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో కురుపాం ,జియ్యమ్మవలస ,గుమ్మ లక్ష్మీ పురం మండలాల నాయకులు నందివాడ క్రృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

బిళ్ళలవలసలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో గల బిళ్ళలవలస పంచాయతీ లో శుక్రవారం నాడు పారిశుధ్యం పనులు చురుకుగా జరిగాయి. గ్రామంలో వున్న అన్ని వీధికాలువలులో పూడికను పారిశుధ్యం కార్మికులుతో తీయించటం జరిగింది. కాలువల్లో చెత్త, చెదారం పేరుకు పోవటంతో గ్రామస్తులు దోమలు బెడద భరించలేని దృష్ట్యా సర్పంచ్ అధికార ప్రతినిధి టి అప్పలనరసింహ రాజు స్పందించి కాలువల్లో పూడిక తీ తలు దగ్గరుండి పర్యవేక్షించి తీయించారు. అంతేకాకుండా ప్రతీ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ ను జల్లించారు. గ్రామంలో అన్ని కాలువలును సుబ్రపరచటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కాలువలు పూడికతీతలు ను గ్రామ కార్యదర్శి సత్యారావు పర్యవేక్షించారు.

సంక్షేమం ఇచ్చి అభివృద్ధి మరిచారు...



విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలిచ్చి అభివృద్ధిని కుంటిపరిచిందని జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్చి లోకం మాధవి అన్నారు. నెల్లిమర్ల మండలం తమ్మాపురంలో శనివారం సాయంత్రం మన ఊరులో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తుందని చెప్పారు. జనసేన అధికారంలోకి వస్తే పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్ర మంలో నాయకులు రేవళ్ల రమణ, కరిమజ్జి గోవింద్, గడి సురేష్ పాల్గొన్నారు.

భాషా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

యుటిఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం: ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్నటువంటి భాషావాలంటీర్లందరికీ గౌరవ వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి. రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం మండలంలో పి. లేవీడి రబ్బర్ తోట వద్ద జరిగినటువంటి భాష వాలంటీర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో గిరిజన గ్రామాల్లో గిరిజన పిల్లలకు వారి భాషలో అర్థం అయ్యేలా పాటలు చెప్పేందుకు బాష వాలంటీర్లను నియమించారని అటువంటిది ఇప్పుడు వారిని ప్రభుత్వము అధికారులు పట్టించుకోవడంలేదని కావున వాలంటీర్లు అందరూ ఏకతాటి పైకి వచ్చి భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ రూపొందించి పోరాటాలకు సన్నద్ధమైతేనే న్యాయం జరుగుతుందని దానికి అందరూ సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల సవర భాష వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. నెల్లిమర్ల మండలం మొయిద ఉన్నత పాఠశాల, బాలుర వసతిగృహాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేసలి అప్పారావు మాట్లాడుతూ యువత విద్యార్థునులను మభ్యపెట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఇక్కడికి వచ్చినట్లు వెల్లడించారు. ఈ సంఘటనపై ఆరా తీశామని చెప్పారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో విద్యార్థులు మానసంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసుశాఖ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం అధికారి అల్లు సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు బి మహాలక్ష్మి పాల్గొన్నారు.

స్టెప్పులేసిన గిరిజన విశ్వవిద్యాలయం విద్యార్థులు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం విద్యార్థులు విజయనగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లాష్ మాబ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జేసీ మాయూర్ అశోక్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొద్దిసేపు విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించారు. గిరిజన వర్సిటీ ఐదవ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా కలెక్టరేట్, కోట జంక్షన్, అంబేద్కర్ జంక్షన్ లలో స్టూడెంట్స్ ఫ్లాష్మాబ్ నిర్వహించారు. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతాల్లో రోడ్డుపై ఒక్కసారిగా యునివర్సిటి విద్యార్థులు చేసిన డాన్స్షో చూపరులను ఆకట్టుకుంది. సినిమా, ఫోక్ తదితర పాటలకు స్టెప్పులతో విద్యార్థులు అదరగొట్టారు. విద్యార్థులు ప్రదర్శించిన థింసా డాన్స్ ఆకట్టుకుంది. ఒక్కసారిగా సర్కిల్స్ జనంతో నిండిపోయింది. వాహనదారులు కాసేపు ఆగేసి రిలాక్స్ అయ్యారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

150 మందికి చికిత్స



విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపు పేటలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 150 మందికి చికిత్స చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు ప్రారంభించారు. తిరుమల మెడికవర్ ఆసుపత్రి, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : పూర్ణపాడు-లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబులు డిమాండ్ చేసారు. ఈమేరకు వారు మాట్లాడుతూ వంతెన నిర్మాణం కోసం అధికారులు కొంత కృషి చేస్తున్నా పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో వంతెన నిర్మాణ పనులు పూర్తి కావడం లేదని స్పష్టం చేశారు. గిరిజన ప్రజల కష్టాలు, కన్నీళ్లుపాలకులకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. గిరిజన బాలికకు మెరుగైన వైద్యం అందించాలని ఐటిడిఎ జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణను కోరినట్లు వారు తెలిపారు.

ర్యాగింగ్ వంటి వికృత చేష్టలకు పాల్పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం

అవగాహన సదస్సులో న్యాయమూర్తి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ర్యాగింగ్ వంటి వికృత చేష్టలకు పాల్పడిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి హెచ్చరించారు. ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ షేక్ వలీఖాన్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ సదస్సులో న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ ర్యాగింగ్ జరిగినపుడు భయపడకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీకి, పోలీసు వారికి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు బయటపెట్టకుండా ర్యాగింగ్ కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని విద్యార్థులకు సూచించారు. ఎస్.ఐ జి.లోవరాజు, ఎన్ఎస్ఎస్ ఎస్.రమ్యశ్రీ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థైర్యం కలిగించేలా ప్రవర్తించడం, ఇది ఇతర దేశాలతో పోల్చితే మన భారతదేశంలో ఎక్కువగా ఉందని, ఎంతలా అంటే బలవంతంగా ప్రాణాలు తీసుకునేంతలా ఈ ర్యాగింగ్ భూతం విస్తరిస్తోందని అన్నారు. అలాగే ప్రభుత్వాలు తెస్తున్న ర్యాగింగ్ పర్యవసానంగా విధించే శిక్షల గురించి వివరించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి దబ్బా.ఎస్. శర్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా ఎక్కడో అక్కడ ఈ ర్యాగింగ్ భూతానికి ఎవరో ఒకరు బలైపోతూనే ఉన్నారని, ఈ మధ్యకాలంలో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే విద్యార్థుల ఆలోచన తీరులో కనిపిస్తున్న క్రూరమైన మనస్తత్వం భవిష్యత్ తరాలు ఎలా ఉండబోతున్నాయోననే భయాన్ని కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంత నేపథ్యం నుండి వచ్చిన పేద, మధ్య తరగతి విద్యార్థులేనని, మీరంతా బాగా ఉన్నత చదువులు చదివి పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. సీనియర్ న్యాయవాది వారాది ఈశ్వరరావు మాట్లాడుతూ ర్యాగింగ్ ఈ కళాశాలలో లేకపోవడం పట్ల అభినందించారు. ఇక చదువులు, పెళ్లిళ్ల కంటే అవసరాల కోసం చేసే అప్పులకు ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేసి ఇస్తే తదుపరి వచ్చే పర్యవసానాలను, కోర్టు కేసులను మీ తల్లిదండ్రులకు చెప్పి హెచ్చరించాలని విద్యార్థులకు సూచించారు. న్యాయవాది ఎం.అసిరాడు మాట్లాడుతూ విద్యార్థులు ఇతర వ్యాపకాలు తగ్గించుకుని చదువుపై దృష్టి సారించాలని కోరారు. న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ కళాశాల స్థాయి విద్యార్థులు ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు గురించి కరపత్రాలు, ప్రవేశ దరఖాస్తులలో విధిగా ముద్రించాలన్నారు. అఖిలభారత సాంకేతిక విద్యామండలి, భారత వైద్య మండలి, జాతీయ మానవ హక్కుల కమిషన్ ర్యాగింగుకి వ్యతిరేకంగా చేసిన చట్టాలను వివరించారు. కాగా ఈ సదస్సులో గంధాలయాధికారి డాక్టర్ లెఫ్టినెంట్ జి.స్వామినాయుడు, విద్యార్థి గౌరి ప్రసంగించారు. అనంతరం న్యాయమూర్తి వాణిని కళాశాల అధ్యాపకులు దుశ్శాలువతో సత్కరించారు. బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు బి.త్రిమూర్తులు, ఆర్.సత్యన్నారాయణ, జి.చిట్టిబాబు, బి.వెంకటరావు, ఎం.దొరబాబు, యాంటీ ర్యాగింగ్ కమిటీ అధ్యక్షుడు సి.హెచ్.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు చల్లా రామకృష్ణ, పి.భాస్కరరావు, యన్.యస్.యస్.ప్రోగ్రాం అధికారి బి.సంధ్యారాణి, జి.ఈరన్న, యన్.సి.సి.క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రంగరాజు, జే కామేష్ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ శనివారం శాసనసభ ఉపసభాపతి, విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రంగరాజు, జెకామేష్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రతి ప్రభుత్వ పథకం అందే విధంగా చూడాలన్నారు. పారిశుధ్య విభాగంలో ఆప్కాస్లో ఉన్న ఖాళీలను గతంలో నిలిపివేసిన కార్మికులకు లేదా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. 60 సంవత్సరములు దాటిపోయిందని నెపంతో ఎటువంటి సమాచారం లేకుండా కొంతమంది కార్మికులను తొలగించడం జరిగిందని ఈ వృత్తినే నమ్ముకున్న వీరికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. 1996లో మున్సిపాలిటీలో 550 మంది పారిశుధ్య కార్మికులు కొనసాగే వారని నేడు నగరపాలక సంస్థగా ఏర్పడిన తరువాత కూడా అదే కార్మికులు ఉండడం వల్ల ప్రస్తుతం వార్డులో పనిచేసే కార్మికులపై విపరీతమైన పని భారం పడుతుందన్నారు కార్మికులందరికీ 100 గజముల స్థలంలో విశాలభవనం నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నారాయణరావు, మూర్తి, కామేశ్వరరావు, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మాజీఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులను పరామర్శ చేసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం: మాజీ ఎమ్మెల్యే, మాజీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైనట్టు సమాచారం తెలుసుకున్న రాష్ట్ర టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు, ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ పరిశీలకులు దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి, కిమిడి నాగార్జున,బోయిన గోవిందరాజులు నియోజక వర్గం ఇంచార్జ్ బోనెల విజయచంద్ర, పాలకొండ ఇంచార్జి నిమ్మక జయకృష్ణ, సాలూరు మాజీ ఎమ్మెల్యే బంజదేవ్, కురుపాం ఇంచార్జి తోయక జగదీశ్వరి,వాడాడ రాము,తదితరులు కృష్ణపల్లి వెళ్ళి పరామర్శ చేశారు.ఈనెల 9నపార్వతీపురం జిల్లాలలో జరగబోయే చంద్రబాబు పర్యటనను కలిసికట్టుగా ఉండి విజయవంతంచేయాలని, అలాగే ఆరోగ్యంను మెరుగు పరుచుకొని పార్టీ కార్యక్రమాలలో ఎప్పటిలాగే పాల్గొని పార్టీని నియోజకవర్గంలో మరింత బలపేతం చేయాలని కళావెంకటరావు, సంధ్యారాణిలు కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: సముద్రంలో పడవ బోల్తా పడి మృతి చెందిన మండలంలోని పతివాడ బర్రిపేటకు చెందిన వాసుపల్లి అప్పన్న కుటుంబానికి మత్స్య శాఖ నుంచి దహన సంస్కారాలు ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు ఎంపీటీసీ సభ్యులు పతివాడ అప్పలనాయుడు చేతుల మీదుగా శనివారం అందజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రెండు ప్యాకెట్లు బియ్యాన్ని కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు పతివాడ అప్పలనాయుడు అందజేశారు. విలేజ్ ఫిషరీస్ సహాయకులు హేమంత్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి మత్స్య శాఖ నుంచి 10 లక్షలు క్లెయిమ్ అయినట్లు తెలిపారు. అయితే ముందుగా ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఇస్తున్నామన్నారు. వారం మూడు నెలల్లో ఐదు లక్షలు చెక్ ఇస్తామన్నారు. అనంతరం మరికొన్ని నెలల్లో మరో రూ.5 లక్షలు కుటుంబానికి అందజేస్తారన్నారు. ఎంపీటీసీ సభ్యులు అప్పలనాయుడు మాట్లాడుతూ మృతుని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, మధ్యలో దళారులు ఎమ్మెస్తరని తెలిపారు. ఆయనతోపాటు పతివాడ వైసిపి నాయకులు పిన్నింటి నారాయణరావు, పతివాడ సత్యం, సచివాలయ కన్వీనర్ గ నగళ్ల అప్పలరాజు, సాగర్ మిత్ర లేపాక్షి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆర్ శోభారాణి తదితర నాయకులు మత్స్యకారులు ఉన్నారు.

7న మండల్ డే కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంబేద్కర్ అందరివాడు సాధన సమితి, ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 7న మండల్ డే కార్యక్రమం సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.భారత రాజ్యాంగం ఆర్టికల్ 340 ప్రకారం ఈ దేశంలోని ఓబిసి, బీసీలకు 27% రిజర్వేషన్ కల్పించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ కి చెందుతుంది. ఈ రిజర్వేషన్ అంశాన్ని దేశవ్యాప్తంగా చర్చికి దారి తీసిన ఏకైక అంశం మండల్ కమిషన్, దీనికి చైర్మన్ గా వహించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి బి.పి. మండల్ డే ద్వారా 7ఆగస్టు 1990 సంవత్సరం నుండి ప్రాధాన్య సంతరించుకుంది. ఈ దేశంలో అంబేద్కర్ కేవలం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రాజ్యాంగం రాశారని అనే ఒక దుష్ప్రచారాన్ని మండల్ కమిషన్ ద్వారా తొలగిపోయి, ఓబిసి, బిసి, మైనార్టీల రాజ్యాంగ హక్కులకు బాబా సాహెబ్ అంబేద్కర్ సుదీర్ఘ పోరాటం చేసాడంటంలో అతిశక్తి లేదు. దీనిలో భాగంగా ఆగస్టు 7 సాయంత్రం 4 గంటలకు పూల బాగ్ రోడ్డు, అయ్యన్న నగర్, శ్రీ స్వాతి వాటర్ ప్లాంట్ వద్ద మండల్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కే ప్రవంతి ఎం స్వాతి తెలిపారు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించడం జ జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భానుమూర్తి, మధు, కోటి, రాకేష్, సాయిడు, హరీష్, నాయుడు,రాజీ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సాలూరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను సాలూరులో నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహణపై ఐటిడిఏ కార్యాలయంలో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కార్యక్రమంను నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గల గిరిజన కళాకారులు, వివిధ గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. గిరిజన ఉత్పాదులు వచ్చే ప్రజలకు తాగునీరు సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వేడుకలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి తదితర ఉన్నత అధికారులు పాల్గొంటారని ఆయన అన్నారు. ఈసమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, ఎఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. ప్రేమ్ కుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, జిల్లా రవాణా అధికారి సి. మల్లికార్జున రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డిఐఒ

విశాలాంధ్ర-బెలగాం : బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు శనివారం సందర్శించారు. ఓపి రికార్డులు, ల్యాబ్, వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించారు. రోజుకు ఎంతమంది జ్వర లక్షణాలతో వస్తున్నారు, వారికి నిర్వహించిన ల్యాబ్ పరీక్షలు, ఫలితాల వివరాలు పరిశీలించారు. అన్ని గ్రామాల్లో అవసరమైన పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించి ఈ నెల 7 నుండి 12వరకు జరగబోయే మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమానికి ఎంతమంది అర్హులను గుర్తించారు. అవసరమైన టీకాలు ముందస్తుగా వేయబడిన ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల 10వ తేదీన జరగబోయే డీవార్మింగ్ ప్రోగ్రాంకు సరిపడా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎంపీడిఒ కార్యాలయం వద్ద ప్రదర్శించిన ఈ కార్యక్రమాల పోస్టర్లను ఏఓ భానుమూర్తి తో కలిసి పరిశీలించి ఈ కార్యక్రమాల ఆవశ్యకతపై అక్కడి సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ డి. కిరణ్మయి, డాక్టర్ సందీప్, సిహెచ్ఒ ఎస్.వి రమణ, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలోనూ గ్రూపుల గొడవ

విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట మండలం లో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం గందరగోళంగా ముగిసింది. అధికారులు సభ్యుల మధ్య కాదు ఏకంగా గ్రూపుల తగాదాల మధ్య సమావేశం నిర్వహించారు. మండల సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రమీల ప్రత్యక్షతన ఎంపీడీవో పార్వతి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఏ గ్రూపు కి సంబంధించిన ఎంపీటీసీలు వారి వారి శిబిరాలలో చేరకోవడంతో సరసభ్య సమావేశానికి కోరం చాలదం లేదు. ఎంపీపీ సమావేశంలో ఉన్న వజుకువలన ఎంపీటీసీ తోకల లక్ష్మిని సర్పంచ్ ప్రతినిధి గోనపుతిరుపతిరావు పట్టు పట్టి తీసుకు పోవడంతో ఎంపీటీసీ సమావేశంలో ఏడుగురు మాత్రమే మిగిలారు. ఉమామహేశ్వరరావు హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం మొదలుపెట్టారు తరువాత వైస్ ఎంపీపీ1 మీసాల నారాయణమ్మతోపాటు మిగతా వైసీపీఆర్సిపి ఎంపీటీసీలు ఒక్కరొక్కరుగా వచ్చి సమావేశ మందిరంలో కూర్చున్నారు. ఎంపీపీ ప్రతినిధ్య వహించిన కేసలి సెగ్మెంట్ కి సంబంధించి ఎంత మేర నిధులు ఖర్చు చేశారో తెలపాలని సర్పంచ్ సత్తార్లు నిర్మలతో పాటు ఆమె భర్త సత్తార్లు రాము ఎంపీపీ పోడియం వద్దకు వచ్చి ప్రశ్నిస్తుండగానే రసాభాసగా మారింది. ఎన్నికలను తలపించే విధంగా వేరువేరుగా టెంటులో భోజనాలు ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ సమావేశంలో వైస్ నారాయణమ్మ ధనంజయతో పాటు అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు పట్టెడన్నం పెట్టడం బేష్..

మాజీ ఎమ్మెల్యే లలితకుమారి కుమార్తె హస్మితా నాయుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ 'ఎన్టీఆర్ అన్న క్యాంటీన్' ఏర్పాటు చేసి పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టడం భేషుగ్గా ఉందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పెద్ద కుమార్తె హస్మితా నాయుడు అన్నారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, ఆయన సతీమణి కోళ్ల పైడితల్లి ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి పెద్ద అమ్మాయి లాలం హస్మితా నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి శనివారం 3వ రోజు భోజనాలను వడ్డన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శృంగవరపుకోటలో పేదలకు ఉచితంగా భోజనం అందించడం కోసమే అమ్మానాన్న, మా తాతయ్య జ్ఞాపకార్థంగా అన్న క్యాంటీన్ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశ పెడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనడం మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడీపీ నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకద బాల ఈశ్వర్ భరత్ (బాబు), నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు %ఠ% ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శీలపరెడ్డి అయ్యప్ప శేఖర్, చొప్ప మణి, పెదగాద రాజు, వండు, బడిగింట రవీంద్ర, నరవాద కాళిదాసు, హైటెక్ సురేష్, గనివాద బంగారునాయుడు, కొత్తవలస టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎవరో వస్తారని వేచి చూడక...స్వంతంగా రహదారి మరమ్మతులు

విశాలాంధ్ర-కురుపాం: ఎవరో వస్తారని అభివృద్ధి చేస్తారని ఆశపడి విసిగిపోయిన గిరిజన గ్రామ ప్రజలు ఇంటింటికి నిధులు పోగు చేసి స్వంతంగా మరమ్మతులు చేపట్టి తమ అవసరం ను తీర్చుకున్న సంఘటన మండలం లోశనివారం చోటుచేసుకుంది. అధ్వానంగా ఉన్న రహదారి మధ్య రాకపోకలు సాగించేందుకు సదుపాయం కల్పించాలని అధికారులను ను కోరినా పట్టించుకోకపోవడంతో ఇలా గ్రామస్థులే ఏకంగా 2 కిలోమీటర్ల మేర రహదారిని బాగుచేసుకున్నారు. ఈ సంఘటన మండలం గుమ్మిడిగూడ పంచాయతీ సింగపురంలో శనివారం జరిగింది. బియ్యాలవలస నుంచి సింగుపురం వెళ్లేందుకు మట్టి రోడ్డుతోపాటు ఘాటీ ఎక్కాల్సింది. ఇటీవల ఓ గర్భిణీ స్త్రీకి అత్యవసరం పరిస్థితిలో 108 వాహనం కూడా గ్రామానికి రాలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో చివరికి కొందరూ మహిళలు గర్భిణిని నడిపించుకుంటూ 108 వాహనం ఉన్న వద్దకు వరకు తీసుకువెళ్లి ఎక్కించారు. ఇంకా అత్యవసర సమయంలో లేకపోతే రాకపోకలకు ఇబ్బందులు అవుతాయని తామే స్వచ్ఛందంగా కొంత నగదును ఎత్తుకొని జెసిబి ని పెట్టి తాము శ్రమదానంతో రహదారి నిర్మాణ పనులు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ గ్రామానికి పూర్తిస్థాయిలో వంతెన నిర్మాణం పూర్తి చేసి బి.టి రహదారి వేసి రాకపోకల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని ఎస్ లింగాల వలస సెక్టార్ పరిధిలోని జిన్నాం మరియు దోలపేటం గ్రామాల్లో తల్లిపాల బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ పర్యవేక్షకులు శ్యామలత శకుంతల లు అన్నారు ఎస్ లింగాలవలస సెక్టార్ పరిధిలోని జిన్నాం గ్రామం అంగన్వాడీ 2 కేంద్రంలోను దోల పాలెం అంగన్వాడి కేంద్రంలోను తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు శనివారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలలు వయసు వచ్చేవరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం అని తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల ఇద్దరు మధ్య ఉండే బంధం దృఢమవుతుందని అన్నారు అలాగే బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను పెట్టడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని ఎదిగిన గంటలకు తోడ్పడుతుందని వారు వివరించారు ఈ కార్యక్రమంలో జిన్నాం గ్రామంలో ఎంపీటీసీ రాముఅప్పుడు సర్పంచ్ కలావతి వైసిపి నాయకులు రాము నాయుడు సెక్టార్ లీడర్ ఎం సత్యవతి మహిళ పోలీస్ స్వాతి అలాగే దోలపాలెం గ్రామంలో అంగన్వాడి కార్యకర్త రమణమ్మ ఆశా కార్యకర్త మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో జరుగుతున్న రీజనల్ స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను, విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమి, రేపటి విజయానికి నాంది అని అన్నారు. అందుకే చిన్నప్పటి స్కూల్లో ఆటలు ఆడించేవారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివసించే యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఉద్దేశంతో టోర్నమెంట్లు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. పిల్లలు శారీరక, మానసిక మరియు మానసిక శ్రేయస్సు మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని, అటువంటి సమతుల్య పిల్లల అభివృద్ధిలో కీలకమైనదని, మొత్తం శ్రేయస్సు పరంగా ఈ సమతుల్యతను కాపాడుకోవడంలో శారీరక శ్రమ లేదా క్రీడలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అండర్- 14, అండర్-17 & అండర్-19 విభాగాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు, ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని అభినందించారు. విద్యాలయంలో క్రీడా వసతులు మెరుగుపరచడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, కృష్ణమహంతిపురం పి.ఏ.సి.ఎస్ పర్సన్ ఇంఛార్జి ఇందుకూరి రామరాజు, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, ఎం.పి.టి.సి దేముడు, మాజీ ఎం.పి.టి.సి నారాయణరావు, ముషిడిపల్లి మాజీ సర్పంచ్ కనకం, నాయకులు సుంకరి బుల్లి, విద్యాలయం ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

జిల్లా ఇన్చార్జ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు రాజాం నియోజకవర్గంపై మంత్రి బొత్సతో కలిసి సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు అధికారులను ఆదేశించారు. బిల్లులు పెండింగ్ లేకుండా వెంట వెంటనే చెల్లించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం రాజాం నియోజకవర్గం అభివృద్ధి ప్రాధాన్యత కార్యక్రమాలపై సమీక్షించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న ప్రాధాన్యత ప్రాధాన్యతేతర పనులు, గడపగడపకు మన ప్రభుత్వం, వైద్యారోగ్యం, గృహ నిర్మాణం, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వల్ల గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తీసుకున్న చర్యలను వివరించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, అభివృద్ధి పనుల విషయంలో అధికారులు ఏమాత్రం రాజీ పడవద్దని అన్నారు. ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం, గృహ నిర్మాణానికి వాగులు, వంకలు తదితర ఇతర ఆర్ రీచ్‌ల్లో దొరికే ఇసుకను, అలాగే మట్టి, గ్రావెల్ ను ఉచితంగా తీసుకు వెళ్ళవచ్చని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ నిర్ణయమని, ఈ విషయంలో ఎక్కడా అభ్యంతరాలు పెట్టకూడదని అధికారులను ఆయన ఆదేశించారు. అయితే ఇలాంటి చోట ఇసుక తవ్వకాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ యంత్రాలను ఉపయోగించకూడదని మంత్రి స్పష్టం చేశారు. గడపగడపకు పనుల ద్వారా గ్రామాల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని, నియోజకవర్గానికి సుమారు రూ.20 కోట్లను వెచ్చించి పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు తెలియజేసిన పలు అంశాలపై, రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, అప్పటికప్పుడే కొన్ని సమస్యలను మంత్రి పరిష్కరించారు. జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి పనికు ఈ క్రాస్ నమోదు చేయడం తప్పనిసరి అని అన్నారు. ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో తమ నియోజకవర్గం కలిసిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయని చెప్పారు. సమావేశంలో టీటీడీ బోర్డు చైర్మన్ పి వి సుబ్బారెడ్డి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్సీ పెనుమత్స విక్రాంత్, డిఆర్వో ఎం.గణపతి రావు, సిపిఓ బాలాజీ, ట్రైనీ కలెక్టర్ వెంకట త్రినాగ్, వివిధ శాఖల అధికారులు, రాజాం నియోజక వర్గ పరిధిలోని ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు దాడి పై దేశం నాయకుల మండిపాటు

విశాలాంధ్ర-వంగర: పుంగనూరు లో చంద్రబాబు కాన్వాయ్ పై వైసీపీ దాడిని ఖండిస్తున్నామని తెలుగు దేశం సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ పైల వెంకట రమణ, వంగర మండల దేశం నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు బెజ్జిపురపు శ్రీనివాసు, లెంకసింహ చలం, అప్పలనాయుడు తదితరులు ఖండించారు.శు క్రవారం చంద్ర బాబు నాయుడు ప్రాజెక్టులపై వైసిపీ ప్రభుత్వ వైఫల్యాన్ని చంద్రబాబు పర్యటనలో ఎండగడుతున్నారని, బాబు సభలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు దాడులకు దిగుతున్నారని వారు మండిపడ్డారు.బాబు కాన్వాయ్ పై రాళ్ళ దాడి ప్రజాస్వామ్యానికి విఘాతంగా వారు వర్ణించారు.పుంగనూరు ఘటనను ప్రజాస్వామ్య వాదులెవరూ హర్షించరన్నారు. ప్రజాస్వామ్యం లో ఇలాంటి దుర్మార్గపు చర్యలు కు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఓటమిని అంగీకరించి ఇలాంటి దుర్మార్గపు పనులను పోలీసుల సహకారంతో చేపించటం పట్ల వారు ధ్వజమెత్తారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థికి పాముకాటు

విశాలాంధ్ర-బెలగాం: గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం టిక్కబాయి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థికి రాత్రి నిద్రపోతున్న సమయంలో ఏడో తరగతి చదువుతున్న ఆరిక సిద్ధు అనే విద్యార్థికి పాము కాటు వేసింది. గుర్తించిన వార్డెన్, ఆశ్రమ పాఠశాల సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా ఆసుపత్రి వైద్యులు చికిత్స పొందుతున్న సిద్ధును మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు రిఫర్ చేశారు.

చంద్రబాబుపై దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో స్థానిక ఉన్నత పాఠశాలకు క్రీడ మైదానం నుండి బస్టాండ్ కూడలి వరకు పుంగనూరు లో చంద్రబాబు పై మరియు టిడిపి నాయకుల పైన వైసీపీ నాయకులు వికృతాహరితంగా దాడి చేయడంపై నిరసన తెలుపుతూ శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పడాల భూదేవి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు బిడ్డిక దమయంతి నాయుడు, ఆరిక లక్ష్మయ్య, సవర కుంపి, ఎం మోహన్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ దినోత్సవం జయప్రదం చేయాలి



విశాలాంధ్ర-గజపతినగరం: నులిపురుగుల నివారణ దినోత్సవం జయప్రదం చేయాలని గజపతినగరం ఎంపీడీవో కిషోర్ కుమార్ ఆదేశించారు శనివారం గజపతినగరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు ఈ నెల 10న నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలన్నారు ఈ సమావేశంలో ఎంఈఓ లు విమలమ్మ సాయి చక్రధర్ వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నటరాజ్ కాలనిలో కోలగట్ల పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో 31 డివిజన్ పరిధిలో ఉన్న నటరాజ్ కాలనిలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పర్యటన చేపట్టారు. ముందుగా శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ సభ్యుల సమస్యలను కార్పొరేటర్ ఎస్ని లక్ష్మణరావు, జోనల్ ఇంచార్జ్ కోలగట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ నటరాజ్ కాలనీ ఏర్పడిన తర్వాత గతంలో , ప్రస్తుతం రోడ్లు, డ్రైనేజ్, మంచినీటి కొళాయి ,పోర్ తదితర సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బైక్ రమేష్, కాలనీ పెద్దలు ఎం మురళీధర్ రావు, పురుషోత్తం, చలపతిరావు, రమేష్ పాల్గొన్నారు.

దొడ్డిదారిని తెచ్చిన యుసిసి బిల్లును వ్యతిరేకించండి

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే యుసిసి బిల్లును రద్దు చేయాలని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యుసిసి బిల్లుకు వ్యతిరేకంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యం లో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకరరావు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్దిపొందేందుకు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ యుసిసి బిల్లు తీసుకు వస్తున్నట్లు చెప్పారు. ముస్లిం మైనారిటీ సంఘం నాయకులు జాఫర్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు జయరాజ్ మాట్లాడుతూ సివిల్ కోడ్ అమలు చేసి దేశ లౌకికవాదానికి తూట్లుపొడవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం కులమతాలకు అతీతంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధిస్తే నేడు కులమత విభేదాలను రెచ్చగొట్టి ప్రజలను బీజేపీ ప్రభుత్వం విభజిస్తుందని చెప్పారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయకుండా యుసిసి బిల్లు తీసుకురావడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.అప్పలనాయుడు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.